**Press clippings appeared on 8/9/2015 (free Medical Camp )**

# Free medical camp for students

OUR BUREAU

A two-day 'Free Medical Camp' offering medical checkup and distributing medicines for students of Mandal Parishad Upper Primary School, Kamlanagar, ECIL began on Monday.

Chief Medical Officer ECIL, Dr K Aruna, along with her team conducted medical checkup including weight, BP screening, skin, hair and teeth vision tests. ECIL doctors distributed deworming tablet, multi vitamin syrup, folic acid syrup, calcium and iron tablets and health drink bottles.



*P Sudhakar, C&MD, ECIL, distributing medical kits to students at the event*

The camp is organised as part of the Corporate Social Responsibility (CSR) initiative of Electronics Corporation of India Limited (ECIL). P Sudhakar, Chairman and Managing Director, ECIL inaugurated the camp and addressed students to study well and develop skills to become successful professional.

VSB Babu, Director (personnel) and office bearers of ECIL staff and Workers Union and Officers Association also participated in the camp. Bhavan's Sharada Hospitals, Sainikpuri also extended their cooperation.

ECIL has selected upgrading the physical infrastructure and computer education in government schools as its main activities under its CSR programme. It has adopted 17 schools and constructed several classrooms, multipurpose halls, computer labs and toilet blocks, and supplied large number of dual desks and benches in the schools in the last four years.

**The Hans India**

# నైపుణ్యం పెంపొందించుకోవాలి: సుధాకర్

**కుషాయిగూడ:** విద్యార్థులు విద్యా నైపుణ్యం పెంపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ పి.సుధాకర్ సూచించారు. సోమవారం ఈసీఐఎల్ సంస్థ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కింద కమలానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటుగా సాగే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పోషక విలువలతో కూడిన మెడికల్ కిట్‌లను విద్యార్థులకు అందజేశారు. ఈసీఐఎల్ సామాజిక సేవా దృక్పథంతో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని సుమారు 17 ప్రభుత్వ పాఠశాలల్లో సంస్థ కార్యకలాపాలను కొనసాగిస్తూ పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



**విద్యార్థులకు మెడికల్ కిట్‌ను అందజేస్తున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్**

ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ పర్యవేక్షణలో సాగిన ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరక్టర్ వీ.ఎస్.బి. బాబు, పీఆర్‌ఓ లక్ష్మీనారాయణ, పాఠశాల హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, సిబ్బంది హన్మమ్మ, రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

**Sakshi**

# విద్యాభివృద్ధికి ఈసీఐఎల్ కృషి



వైద్యపరీక్షలు చేస్తున్న ఈసీఐఎల్ సీఎంఓ డాక్టర్ కె.అరుణ

**కుషాయిగూడ:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ పథకం కింద ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కమలానగర్‌లోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన శిబిరానికి ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా ఈసీఐఎల్ వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ ఏఎస్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్ మాట్లాడుతూ... ఈసీఐఎల్ సంస్థ సామాజిక బాధ్యతగా... పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా స్థానికంగా ఉన్న 17 పాఠశాలలను దత్తత తీసుకొని కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, మల్టీపర్పస్ హాళ్లు, మూత్రశాలలు, తదితర నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే రెండురోజుల పాటు నిర్వహించే ఈ వైద్యశిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. అరుణ నేతృత్వంలో వైద్యసిబ్బంది పాఠశాలలో చదువుతున్న 195 మంది విద్యార్థులకు బరువు, ఎత్తు, బీపీ స్క్రీనింగ్, చర్మ, దంత, సాధారణ వైద్య పరీక్షలను చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ డైరెక్టర్ పర్సనల్ వి.ఎస్.బి.బాబు, డీజీఎం లక్ష్మినారాయణ, యూనియన్ నేతలు యాదగిరిరావు, భవన్స్ శారద హాస్పటల్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కె.కరుణ, ఎం.హన్నమ్మ, జి.రాజు, మమత, తదితరులు పాల్గొన్నారు.

**Eenadu**

# ईसीआईएल का नि:शुल्क चिकित्सा शिविर उद्घाटित



**हैदराबाद, 7 सितंबर-(मिलाप ब्यूरो)** भारत सरकार की संस्थान इलेक्ट्रॉनिक्स कॉर्पोरेशन ऑफ इंडिया लिमिटेड (ईसीआईएल) द्वारा कमलानगर स्थित मंडल परिषद अप्पर प्राइमरी स्कूल के विद्यार्थियों के लिए आयोजित नि:शुल्क चिकित्सा शिविर का उद्घाटन ईसीआईएल के अध्यक्ष एवं प्रबंध-निदेशक पी. सुधाकर ने किया।

आज यहाँ जारी प्रेस विज्ञप्ति के अनुसार, सीएमडी ने विद्यार्थियों को संबोधित करते हुए शिक्षा से विकास एवं समृद्धि की बात कही। शिविर मंगलवार, 8 सितंबर तक चलेगा। ईसीआईएल की प्रमुख मेडिकल अधिकारी डॉ. के. अरुणा के निर्देशन में शिविर का आयोजन किया जा रहा है, जिसमें विद्यार्थियों की ऊँचाई, वज़न, बी.पी, त्वचा, बाल, दाँत आदि की जाँच की जाएगी। साथ ही विटामिन की दवाइयों का वितरण किया जाएगा। शिविर के उद्घाटन कार्यक्रम में ईसीआईएल के निदेशक (कार्मिकी) वीएसबी बाबू कर्मचारी एवं कर्मचारी यूनियन व ऑफिसर्स असोसिएशन के सदस्य एवं विद्यार्थी उपस्थित थे।

**Hindi Milap**